ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 19.04.2024 సమయం: 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికల ప్రచారం, నామినేషన్ల పర్వం జోరందుకుంది.
2. నాగర్‌కర్నూల్ స్థానానికి బీఆర్ఎస్ అభ్యర్థి RS ప్రవీణ్ కుమార్, భువనగిరి బి.జె.పి. అభ్యర్థిగా బూర నర్సయ్య గౌడ్, పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ సహా పలువురు ఈ రోజు తమ నామినేషన్లు దాఖలు చేశారు.
3. జాతి నిర్మాణం కోసం BJP అహర్నిషలూ కృషి చేస్తుందని ఆ పార్టీ సీనియర్ నేత, కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు.
4. విభజన హామీలను కేంద్ర ప్రభుత్వం నెరవేర్చలేదని, రాష్ట్రానికి విద్యా, వైద్య సంస్థలు, పరిశ్రమలను కేటాయించలేదని కాంగ్రెస్ సీనియర్ నేత, మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు.

లోక్ సభ-ప్రచారం

రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులంతా తమ నియోజకవర్గాల్లో ప్రచారంలో నిమగ్నమయ్యారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు నుంచి తమ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేయనున్నారు. అభ్యర్థుల నామినేషన్ ర్యాలీలు, బహిరంగ సభల్లో పాల్గొనేందుకు కార్యాచరణ సిద్ధం చేసుకున్నారు.  మహబూబ్ నగర్ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి నామినేషన్ ర్యాలీ పాల్గొని  జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో జన జాతర సభకు హాజరవుతారు. మరోవైపు రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికలకు నామినేషన్ల దరఖాస్తు ప్రక్రియ నిన్న మొదలైంది. తొలి రోజే పలువురు నామినేషన్లు దాఖలు చేయగా.. ఈ రోజు పలువురు అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు వేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సికింద్రాబాద్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసేందుకు ర్యాలీగా బయల్దేరారు.  నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానానికి బీఆర్ఎస్ అభ్యర్థిగా RS ప్రవీణ్ కుమార్ ఈ రోజు నామినేషన్ దాఖలు చేశారు.  భువనగిరి పార్లమెంట్ స్థానానికి  బి.జె.పి. అభ్యర్థిగా బూర నర్సయ్య గౌడ్, పెద్దపల్లి  బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మాజీ కొప్పుల ఈశ్వర్ తమ నామినేషన్  పత్రాలను రిటర్నింగ్ అధికారులకు సమర్పించారు.

(డెస్క్/పిటిసి, పెద్దపల్లి/  పీటీసీ, నాగర్‌కర్నూల్/    స్ట్రింగర్, భువనగిరి జిల్లా)

BJP-రాజ్ నాథ్ సింగ్:

జాతి నిర్మాణం కోసం BJP అహర్నిషలూ కృషి చేస్తుందనీ ఆ పార్టీ సీనియర్  నేత, రక్షణ మంత్రి BJP సీనియర్ నాయకులు రాజనాథ్ సింగ్ అన్నారు. సికింద్రాబాద్ లోక్ సభ నియోజక వర్గం అభ్యర్థిగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి G కిషన్ రెడ్డి నామినేషన్ దాఖలు చేసే ముందు మహబూబ్ కళాశాల వద్ద ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ, విపక్షాలు ఎప్పుడు ప్రభుత్వం ఏర్పాటు చేసినా అవినీతి

కుంభకోణాలు జరిగాయని ఆరోపించారు. కిషన్ రెడ్డి గత 5 ఏళ్ళలో పలు పదవులు నిర్వహించి అత్యంత పారదార్శకంగా ఒక్క అవినీతి ఆరోపణలకు చోటు లేకుండా పలు అభివృద్ధి పనులను చేపట్టారని అన్నారు. అంతకు ముందు కిషన్ రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గం అభివృద్ధి కోసం తాను చేసిన కృషిని ప్రజలముందు నివేదికను పెట్టినట్లు పేర్కొన్నారు. ప్రజలు తనకిచ్చిన బాధ్యతను పూర్తి బాధ్యతతో పనిచేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో BJP ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు Dr K లక్ష్మణ్ తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు.

(MSL)

మహబూబాబాద్ –రేవంత్ ప్రచారం

మహబూబాబాద్ లోకసభ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోరిక బలరాం నాయక్ ఈరోజు నామినేషన్ వేయనున్నారు.

(పిటిసి , మహబూబాబాద్)

2024 లోక్ సభ ఎన్నికలు-తెలంగాణా-సికింద్రాబాద్

రాష్ట్రంలోని 17 లోక్ సభ నియోజక వర్గాలకూ ఎన్నికలు జరుగుతున్న నేపధ్యంలో ఆకాశవాణి ప్రాంతీయ వార్తా విభాగం ఆయా నియోజక వర్గాలపై ప్రత్యేక కథనాలను అందిస్తుంది. 2024 లోక్ సభ ఎన్నికలు-తెలంగాణ పేరిట ప్రసారం అయ్యే ఈ ధారావాహికలో ఈరోజు మొదటగా సికింద్రాబాద్ నియోజక వర్గం గురించి ప్రత్యేక కథనాన్ని విందాము. రాష్ట్రంలోని అతి పెద్ద లోక్ సభ నియోజక వర్గాలలో ఒకటయిన సికింద్రాబాద్ లోక్ సభ స్థానం 1957లో ఏర్పడిన నాటి నుంచి నాలుగు సార్లు పునర్ వ్యవస్థీకరణకు లోనైంది. ప్రధానపార్టీలు BJP, BRS, కాంగ్రెసు హోరాహోరీ పోటీ పడుతున్న సికింద్రాబాద్ నియోజక వర్గం పై మా ప్రతినిధి MS లక్ష్మి ఈ నివేదిక అందించారు.

(వాయిస్ కాస్ట్)

సికింద్రాబాద్ లోక్ సభ స్థానం పరిధిలో ముషీరాబాద్, సికింద్రాబాద్, సనత్ నగర్, ఖైరతాబాద్, అంబర్ పేట్, జుబ్లీహిల్స్, నాంపల్లి శాసనసభ సెగ్మెంట్లు ఉండగా ఇవన్నీ హైదరాబాద్ జిల్లాలోనే ఉన్నాయి. కేంద్ర మాజీ మంత్రి శివశంకర్, బండారు దత్తాత్రేయ లాంటి పలువురు అగ్రశ్రేణి నాయకులు లష్కర్ స్థానం నుంచే లోక్ సభకు గెలుపొందారు. గతంలో కాంగ్రెసు కంచుకోటగా ఉన్న లష్కర్ నుంచి ఎక్కువగా, నాలుగు సార్లు విజయం సాధించింది బండారు దత్తాత్రేయ మాత్రమే. దాదాపు 22 లక్షలమంది ఓటర్లు వుండగా, వీరిలో ఇంచుమించు 11 లక్షల మంది పురుషులు, మరో 11 లక్షల మంది మహిళలు వున్నారు. రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత జరిగిన మొదటి ఎన్నికల్లో 43 శాతం పైగా ఓట్లతో BJP అభ్యర్ధి బండారు దత్తాత్రేయ సికింద్రాబాద్ ను కైవసం చేసుకున్నారు. గత 2019 ఎన్నికల్లో ఇక్కడి నుంచీ గెలిచిన BJP అభ్యర్ధి జి.కిషన్ రెడ్డి 42 శాతం ఓట్లతో గెలుపొందారు. ముందు కేంద్ర సహాయ మంత్రిగా, ఆ ఆతర్వాత కేంద్ర మంత్రిగా, గత ఏడాది నుంచీ రాష్ట్ర BJP అధ్యక్షునిగా పలు కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న కిషన్ రెడ్డి మరో సారి సికింద్రాబాద్ నుంచే లోక్ సభ ఎన్నికల బరిలో దిగారు. ఖైరతాబాద్ నుంచీ BRS టికెట్ పై శాసనసభకు ఎన్నికై, ఆ తర్వాత కాంగ్రెసులో చేరిన దానం నాగేందర్ లష్కర్ నుంచీ పోటీ చేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. ఇక BRS, శాసన సభలో సికింద్రాబాద్ కు ప్రాతినిధ్యం వహిస్తున్న పద్మారావు గౌడ్ ను లోక్ సభ బరిలోకి దించింది. ప్రధానపార్టీలకు చెందిన ముగ్గురికీ దీర్ఘకాల రాజకీయ అనుభవం, మంత్రులుగా అనుభవజ్ఞులు కావటంతో సికింద్రాబాద్ ఎన్నిక అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. ఇటీవలీ శాసనసభ ఎన్నికల్లో లష్కర్ పరిధిలోని ఆరు స్థానాలను BRS కైవసం చేసుకోగా నాంపల్లి స్థానాన్ని MIM గెలుచుకుంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెసు కానీ, BJP కానీ ఒక్క స్థానాన్నీ గెలవలేకపోయాయి. కంటోన్మెంట్, ఆంగ్లో ఇండియన్ కమ్యూనిటి, కేంద్ర రాష్ట్ర ఉద్యోగుల నివాసాలు ఎక్కువగా ఉండటం, సంపన్న కాలనీలతో పాటు -గణనీయంగా ఉన్న

*మురికివాడలూ ఎన్నికపై ప్రభావం చూపే అవకాశం ఉంది. పోటీలో ఎంతమంది అభ్యర్థులున్నా, సికింద్రాబాద్ లో ప్రధాన పార్టీల మధ్యే ముక్కోణపు పోటి నెలకొనే అవకాశం వుంది.*

(MSL)

సిద్దిపేట-రఘునందన్
దేశం అభివృద్ధి చెందాలంటే బీజేపీ గెలవాలని మెదక్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. ఈరోజు ఉదయం సిద్ధి పేట జిల్లా నంగునూర్ మండలం కోనాయిపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రఘు నందన్ రావు ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి నాలుగు నెలలు అయినా 4 వేల పించన్ ఇవ్వలేదన్నారు.

(పీటీసీ, సిద్దిపేట)

వరంగల్- ఎన్నికల వ్యయ పరిశీలకులు
వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థుల ఎన్నికల ఖర్చులను పక్కాగా లెక్కించాలని కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు ఏ. ధిలీబన్, ధీరజ్ సింగా పేర్కొన్నారు. వరంగల్ లోక్ సభ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యతో కలసి నిన్న సాయంత్రం వరంగల్ నియోజకవర్గంలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్ల ఎన్నికల వ్యయ అధికారులతో సమీక్ష నిర్వహించి కీలక సూచనలు చేశారు.

(వరంగల్ జిల్లా పిటిసి)

సంగారెడ్డి-కలెక్టర్

ప్రజాస్వామ్యంలో ఓటు బలమైనదని, ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించు కోవాలని సంగా రెడ్డి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి కోరారు. ఓటరు అవగాహన, స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా సంగారెడ్డి పట్టణంలోని ఐబి అతిథి గృహం నుంచి కలెక్టరేట్

వరకు ఓటరు అవగాహనపై రైతులతో ఎద్దుల బండి ర్యాలీని ఈరోజు ఉదయం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో అధికారులు, ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

(SANGAREDDY PTC)

కరీంనగర్ -మంత్రి పొన్నం ప్రచారం

విభజన హామీలను కేంద్ర ప్రభుత్వం నెరవేర్చలేదని, రాష్ట్రానికి విద్యా, వైద్య సంస్థలు, పరిశ్రమలను కేటాయించలేదని కాంగ్రెస్ సీనియర్ నేత, మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. తమ ప్రభుత్వం కూలిపోతుందని బీఆర్ఎస్ అధినేత చంద్రశేఖర్ రావు అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ రోజు కరీంనగర్ పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తో కలిసి ఉదయం మార్నింగ్ వాక్ చేసిన మంత్రి మైదానంలోని క్రీడాకారులు, ఇతరులతో ముచ్చటించారు. స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కరీంనగర్ లోక్ సభ స్థానంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధిస్తారనే నమ్మకం వచ్చిందని పొన్నం ప్రభాకర్ అన్నారు. స్థానిక ఎంపీ బండి సంజయ్ కరీంనగర్ కు కొత్తగా చేసిందేమీ లేదన్నారు.

(పిటిసి, కరీంనగర్)

సిరిసిల్ల-పొన్నం సమావేశం

కాగా, ఎన్నికల సన్నద్ధతలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్లలో ఈ రోజు కాంగ్రెస్ నాయకుడు, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో సిరిసిల్ల నియోజకవర్గ సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీని వాస్,

మానకొండూరు, చొప్పదండి ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనా రాయణ, మేడిపల్లి సత్యం, పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి పాల్గొంటారు.

(పిటిసి రాజన్న సిరిసిల్ల)

సిరిసిల్ల-దుబాయ్ కార్మికుడి మృతి

ఉపాధి కోసం దుబాయ్ వెళ్లి అక్కడ సంభవించిన వరదల్లో చిక్కుకొని, రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం ఒగులాపూర్ గ్రామానికి చెందిన ఏనుగుల భాస్కర్ అనే వ్యక్తి మృతిచెందారు. మృతుడికి భార్య చంద్రకళ, కుమారుడు, కుమార్తె ఉన్నారు. భాస్కర్ మృతదేహాన్ని త్వరగా ఇంటికి వచ్చేలా చూడాలని కుటుంబ సభ్యులు బంధువులు కోరుతున్నారు.

(పిటిసి,రాజన్న సిరిసిల్ల జిల్లా)

మంచిర్యాల-ఓపెన్ పరీక్షలు

మంచిర్యాల జిల్లాలో ఈ నెల 25 నుంచి మే 2 వరకు జరగనున్న ఓపెన్ ఇంటర్, 10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ విషయమై కలెక్టరేట్ల ఈ రోజు సమీక్షా సమావేశం నిర్వహించారు.

(పీటీసీ, మంచిర్యాల)

HEATWAVE:

రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో రేపు, ఎల్లుండి పగటి ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు పెరగవచ్చమని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ మేరకు ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రీ కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాలకు హెచ్చరికలు జారీ చేసింది.

నల్లగొండ-ఎండ

నల్లగొండ జిల్లాలో ఎండ తీవ్రత మరింత పెరిగింది. జిల్లాలోని మాడ్గులపల్లిలో నిన్న రాష్ట్రంలోనే అత్యధికంగా 45.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు కాగా కట్టంగూరులో 44.7, అనుముల మండలం ఇబ్రహీంపేటలో 44.6 డిగ్రీలు నమోదైంది.

(పిటిసి, నల్లగొండ)

నల్లగొండ-తాగునీటిపై సమీక్ష

నల్లగొండ, సూర్యాపేట జిల్లాలకు తాగునీటి సరఫరా విషయంలో ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా అధికారులను ఆదేశించారు. ఇందుకోసం అడవి దేవులపల్లి మండలం చిట్యాల టెయిల్ పాండ్ వద్ద ఉన్న ఇన్ టేక్ వెల్ నుండి నీటిని వినియోగించుకోవాలని సూచించారు.

(పీటీసీ, నల్లగొండ)

కామారెడ్డి- ధాన్యం

ధాన్యం తరలింపులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు సహకరించాలని కామారెడ్డి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిలువలు లేకుండా ఎప్పటికప్పుడు సంబంధిత మిల్లులకు తరలించాలన్నారు.

(పిటిసి రాజన్న సిరిసిల్ల)

నిర్మల్-కలెక్టర్ సమీక్ష

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణను పకడ్బందీగా నిర్వహించాలని నిర్మల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. నిన్న కలెక్టరేట్ సమావేశ మందిరంలో నోడల్ అధికారులతో ఎన్నికల నిర్వహణపై సమావేశం నిర్వహించి పకడ్బందీ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

(పీటీసీ, నిర్మల్)

సూర్యాపేట-ఉత్తమ్ కుమార్ రెడ్డి

పార్లమెంటు ఎన్నికల్లో గెలిచి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 30 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ఆ పార్టీ సీనియర్ నేత, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కోదాడలో నిన్న రాత్రి జరిగిన ఎన్నికల ప్రచార సభలో మంత్రి పాల్గొన్నారు.

(పీటీసీ, సూర్యాపేట)

సిరిసిల్ల-వేములవాడ

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు అశ్విని పాండే ఈ రోజు దర్శించుకున్నారు.

(పిటిసి, రాజన్న సిరిసిల్ల)